# Visit of Foreign Secretary of the UK to India (October 22-24, 2021)

October 22, 2021

## యూకే విదేశాంగ మంత్రి భారత్ పర్యటన (అక్టోబర్ 22-24, 2021)

అక్టోబర్ 22, 2021

1. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) విదేశాంగ, కామన్వెల్త్ మరియు అభివృద్ధి వ్యవహారాలు అలాగే మహిళా మరియు సమానత్వ శాఖ మంత్రి, ఎంపీ రైట్ హానరబుల్ ఎలిజబెత్ ట్రస్ 2021 అక్టోబర్ 22-24 తేదీల్లో భారత్‌లో అధికారికంగా పర్యటిస్తున్నారు.

2. భారత్ పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రితో 2021 అక్టోబర్ 22న విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. సుబ్రమణ్యం జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2021 మే 4న జరగిన భారత్-యూకే వర్చువల్ సదస్సు సందర్భంగా ప్రారంభించిన 'రోడ్‌మ్యాప్ 2030'కి సంబంధించి ఇరువురు మంత్రులు కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా అడ్డంకులు నెలకొన్నప్పటికీ రోడ్‌మ్యాప్ అమలుపై ఇప్పటిదాకా చోటుచేసుకున్న పురోగతిని వారు కొనియాడారు. కీలక ప్రాధాన్యతా రంగాలైన వాణిజ్యం మరియు పెట్టుబడులు, ప్రజా సంబంధాలు, వైద్య భాగస్వామ్యం, వాతావారణ మార్పు, సైన్స్ మరియు నవకల్పన ఇంకా రక్షణ మరియు భద్రతల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై దృష్టి కేంద్రీకరించి, కూలంకషంగా చర్చలు జరిగాయి.

3. వర్చువల్ సదస్సులో ప్రకటించిన మెరుగైన వాణిజ్య భాగస్వామ్యం అమలులో పురోగతిని ఇరువురు మంత్రులు స్వాగతించారు అలాగే భారత్ మరియు యూకేలలో వ్యాపారాలకు తక్షణ ప్రయోజనం కల్పించేలా మధ్యంతర ఒప్పందానికి సంప్రదింపులపై దృష్టి పెట్టేవిధంగా సాధ్యమైనంత త్వరగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం సంప్రదింపులను ప్రారంభించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. వలసలు, రవాణా భాగస్వామ్యం అలాగే ప్రపంచ నవకల్పన భాగస్వామ్యంపై కూడా ఇరువురు మంత్రులు చర్చించారు అలాగే వాటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. దౌత్యపరమైన అలాగే మారిటైమ్ భద్రతకు సంబంధించిన అంశాలను చర్చించేందుకు కొత్తగా చర్చల యంత్రాంగాలను నెలకొల్పిన విషయాన్ని కూడా వారు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక వ్యూహాత్మక సంబంధాలపై నిపుణుల సమాలోచనలను ప్రోత్సహించడానికి కొత్త 1.5 చర్చల యంత్రాంగం అయినటువంటి 'భారత్-యూకే వ్యూహాత్మక ఫ్యూచర్స్ ఫోరమ్ ట్రాక్'ను ఏర్పాటు చేసేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

4. డా. ఎస్. జైశంకర్ అలాగే Ms. ట్రస్, బహుళ-ధృవ ప్రపంచం ఇంకా బహుళపక్ష వాదం విషయంలో తమ నిబద్ధతను పంచుకుంటూనే, పరస్పర ప్రయోజనకరమైన అనేక ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలను కూడా చర్చించారు. పశ్చిమాసియా మరియు ఇండో-పసిఫిక్ విషయంలో, ఉగ్రవాద నిరోధంపై అలాగే ర్యాడికల్ అతివాదంపై, అదేవిధంగా సైబర్ మరియు అంతరిక్ష రంగాల్లో పుట్టుకొస్తున్న సవాళ్ల పరిష్కారం కోసం సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి వారు సమ్మతించారు. ఆఫ్ఘనిస్థాన్ విషయానికొస్తే, పూర్తి స్థాయి, సురక్షితమైన ఇంకా అడ్డంకుల్లేని విధంగా మానవతా సహాయానికి అవకాశం కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. అదేవిధంగా, ఆఫ్ఘన్ భూభాగాన్ని ఏ దేశానికి ముప్పు చేకూర్చే విధంగా లేదా దాడి చేసేందుకు లేదా ఉగ్రవాదులకు ఆశ్రయం లేదా శిక్షణనిచ్చేందుకు, లేదా ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు రూపొందించడం లేదా వాటికి నిధులను అందించడానికి ఉపయోగించుకోకుండా చూడాల్సిన అవసరం ఉందని కూడా ఇరువురు మంత్రులు ఉద్ఘాటించారు.

5. న్యూఢిల్లీలో ఉన్న సమయంలో Ms. ట్రస్, ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌ను, అలాగే పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పు శాఖ మంత్రి శ్రీ భుపేందర్ యాదవ్‌ను కూడా కలుసుకున్నారు. అక్టోబర్ 23న, ఆమె ముంబైలో పర్యటించనున్నారు. భారత్‌లో క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ 21 (సీఎస్‌జీ21) పర్యటనకు సంబంధించి అక్కడ వ్యాపార మరియు రక్షణపరమైన సమావేశాల్లో ఆమె పాల్గొంటారు. 2008 నవంబర్ 26న ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడులకు సంబంధించిన బాధితుల గౌరవార్థం నిర్మించిన స్మారక చిహ్నం వద్ద ఆమె నివాళులు కూడా అర్పించనున్నారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 22, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.